**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 24 ఫిబ్రవరి, 2023.**

**గౌరవ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ గారికి,**
**రాష్ట్ర ఎన్నికల కమిషన్,**
**ఆంధ్రప్రదేశ్.**

ప్రచురణార్థం : సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి శ్రీ వి.శ్రీనివాసరావు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము - జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి.

**విషయం : ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా చేయతలపెట్టిన రాష్ట్ర ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలు నిలుపుదల చేయాలని కోరుతూ అత్యవసర అభ్యర్థన.**

రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా 'సిటిజన్ అవుట్ రీచ్ ప్రోగ్రాం' నిర్వహణకు సచివాలయ శాఖ జిల్లా అధికారులకు ఆదేశాలిచ్చింది. ఇది ఎన్నికల కోడ్‌కు విరుద్ధం. కార్యక్రమాన్ని నిలిపివేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరుతున్నాను.

ఫిబ్రవరి 9 నుండి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. కానీ ప్రభుత్వం తన పథకాలపై ప్రచారం ద్వారా ప్రజలకు చేరువయ్యేందుకు ఫిబ్రవరి 24, 25 తేదీలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. ఆ మేరకు అధికారులు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయ ఉద్యోగులు వలంటీర్లతో కలిసి ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాల అమలుపై అభిప్రాయాలను సేకరిస్తారు. ఎమ్మెల్సీ ఓట్ల చేర్పింపులో వలంటీర్ల పాత్రపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. అధికార పార్టీ తరపున ఎన్నికలతో సంబంధంలేని శాఖల అధికారులు ఓటర్లను ఎన్ని రకాలుగా ప్రలోభాలకు గురిచేస్తున్నారో ఇటీవల జరిగిన ఉదంతాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పుడు ఈ ప్రచార కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను భాగస్వాములను చేసి నిర్వహించాలని సచివాలయ శాఖ ఆదేశించింది. అంటే పూర్తి స్థాయిలో ఓటర్లను ప్రభావితం చేయడానికే దీన్ని తీసుకొచ్చారని అర్థమవుతోంది.

కనుక మీరు జోక్యం చేసుకొని పోలింగ్ ముగింపు తేది మార్చి 13 వరకు ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ఎటువంటి ప్రచార కార్యక్రమాలు చేపట్టకుండా ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాను. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి